


## కండలేరులో అడుగుంటిన నీటి నిల్వలు..



**కండలేరుడ్యాం (రాపూరు), ఆగష్టు21, ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయంలో నీటి నిల్వలు అడుగంటి పోయాయి. జలాశ యం పూర్తి సామర్థ్యం 68 టీయంసీలు కాగా, డెడ్ స్టోరే జి8.5 టీయంసీలు, అయితే సరైన వర్షాలు లేకపోవడం సోమశిలలో కూడానీరులేక పోవడంతో సోమశిల నుండి కండలేరుకు ఇన్ఫ్లో లేదు. దీంతో జలాశయంలో ప్రస్తుతం కేవలం 5.846 టీయంసీల నీటి నిల్వ మాత్రమే వుంది. జలాశయంలోనికి ఇన్ఫ్లోలేదు. జలాశయం నుండి అవుట్ఫ్లోగా 112 క్యూసెక్కుల నీరు పోతుంది.

## త్రాగునీటి నాణ్యతను ప్రతి రోజు పరిశీలించండి : కమిషనర్ సూర్య తేజ



**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 21, ప్రభాతవార్త :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని సరఫరా అవుతున్న త్రాగునీటి నాణ్యతలను ప్రతి రోజూ క్రమంతప్పకుండా పరిశీలించాలని ఇజంనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. వివిధ విభాగాల పనితీరు పర్యవేక్షణలో భాగంగా బుధవారం ఉదయం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో జరుగుతున్న త్రాగునీటి సరఫరాను సంబంధిత అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు ట్యాంకులోని వివిధ విభాగాల్లో జరుగుతున్న నీటి శుద్ధి ప్రక్రియను పరిశీలించి వివిధ యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ట్యాంకు నుంచి సరఫరా అవుతున్న త్రాగునీటి నమూనాల నాణ్యతను కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసారు. అనంతరం స్థానిక చాణక్యపురి, రెవెన్యూ కాలనీ, పోలీస్ కాలనీ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను కమిషనర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసరు చైతన్య ఏ.డి హార్టికల్చర్ ప్రదీప్ కుమార్, డి.ఈ ప్రసాద్, రెవెన్యూ అధికారులు, సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆనం చేతుల మీదుగా అన్నా క్యాంటీన్‌కు రూ లక్ష విరాళం



**నెల్లూరు, ఆగష్టు21 ప్రభాతవార్త. వైద్యం :** రాష్ట ప్రభుత్వ పేదవాని అకలి తీర్చేందుకు ప్రవేశ పెట్టిన అన్నా క్యాంటీన్ రూ. 1లక్ష విరాళాన్ని రాష్ట దేవాదాయా శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు రూరల్ శాసనసభ్యుడు కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిల చేతుల మీదుగా దాత నెల్లూరు నగర పరిధిలోని 18వ డివిజన్ హరినాధపురం కు చెందిన చీనిగ శ్రీనివాసుల రెడ్డి బుదవారం ఆందజేశారు. ఈ సందర్భంగా దాత చీనిగ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పున:ప్రారంభించిన అన్నా క్యాంటీన్ పథకం నిరుపేదల పాలిట ఓ వరమని, అటువంటి గోప్ప పథకం నిర్విరామంగా కోన సాగాలని తన వంతుగా విరాళం అందించం జరిగిందన్నారు. తాను తనువు చాలించేంతటి వరకు ప్రతి ఏడాది అగష్టు 15న రూ. 1లక్ష ప్రభుత్వానికి ఆందజేస్తానని శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పార్టీ నాయకులు ఆనం రంగమయూర్ రెడ్డి దాత శ్రీనివాసుల రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పాతకక్షల నేపథ్యంలోనే హత్య



**నెల్లూరు క్రైం, ఆగస్టు 21, ప్రభాతవార్త :** స్థానిక బివి నగర్ రైల్వే క్రాసింగ్ గేట్ సమీపంలో ఇటీవల చోటు చేసుకున్న మన్నేపల్లి వేణు హత్య కేసును వేదయపాలెం పోలీసులు చేధించారు. పాతకక్షల నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. హత్యకు కారణమైన ఐదుగురు నిందితులను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ సంఘటన సంబంధించి వేదయపాలెం సిఐ టీవీ సుబ్బారావు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కావలి వైకుంఠ నగర్‌కు చెందిన మన్నేపల్లి వేణు, బివి నగర్ సమీపంలో ప్రస్తుతం ఉంటున్నాడు. అతనికి అనగుంటకు చెందిన ఇంగిలాల మహేష్, ప్రవీణ్, బీవీ నగర్‌కు చెందిన ముద్దసిర్ అహ్మద్లతో పాటు మరో ఇద్దరు మైనర్ బాలురతో గొడవలున్నాయి. ఈ క్రమంలో ఈ నెల 14వ తేది రాత్రి 9 గంటల ప్రాంతంలో మృతుడు వేణు బివి నగర్ ప్రాంతంలో ఒంటరిగా కనిపించడంతో నిందితులు అతని పై కత్తులతో విశేషణారహితంగా దాడి చేసి పారిపోయారు. తీవ్ర గాయాలపాలైన అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనపై మృతుని మేనమామ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న వేదయపాలెం పోలీసులు కోణాల్లో దర్యాప్తు చేపట్టి నిందితులను బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సిఐ టివి సుబ్బారావుతో పాటు ఎఎస్ఐ ప్రసాద్, హెడ్ కానిస్టేబుళ్లు జి. సుబ్బారావు, మునిరావు, కానిస్టేబుళ్లు గోపాలయ్య నాగరాజు, మాలకొండయ్యలను ఎస్పి అభినందించి రివార్డులుకు సిఫార్సు చేశారు.

## 16 మందికి కారుణ్య నియామకాల



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల వారసులకు కారణ్య నియామకాల కింద ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తూ జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 16 మందికి ఈ మేరకు జూనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు వారికి శాఖలు కూడా కేటాయించారు. ఇందులో భాగంగా ఎస్. సాయినాథ్(రెవెన్యూ శాఖ), పి. లేఖ్య (రెవెన్యూ శాఖ), వి. సాత్విక (రెవెన్యూ శాఖ), ఓ. హిమసాయి (రెవెన్యూ శాఖ), ఎం. శ్రీవెంకటేష్ (రెవెన్యూ శాఖ), ఎస్‌కె వలీభాష (రెవెన్యూ శాఖ), సిహెచ్ వేణుగోపాల్ (కార్మిక శాఖ), ఎస్. శ్రీనివాసులు (సహకార శాఖ), వి. సోని ప్రవల్లిక (ఆడిట్ శాఖ), జి. సునీల్ (పశుసంవర్ధక శాఖ), ఓ విజయలక్ష్మి (రిజిస్ట్రేషన్ శాఖ), జి. వంశీకృష్ణ (రిజిస్ట్రేషన్ శాఖ), సిహెచ్ నితిన్ (పంచాయితీరాజ్ శాఖ), పి. శరత్ కుమార్ (ఖజానాశాఖ), పి. శిరీష (పోలీస్ శాఖ)లలో నియమించారు. జిల్లా రెవెన్యూ అధికారి లవన్న కలెక్టరేట్ పరిపాలనాధికారి విజయకుమార్‌లు వీరికి నియామకపు పత్రాలు అందజేశారు.

## దక్షణ కాలువ ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలి



**కలువాయి ఆగష్టు 21 ప్రభాతవార్త :** కలువాయి మండలంలోని దక్షణ కాలువ సోమశిల నుండి కండలేరుకు 2 వేల క్యూసిక్కుల నీరు వరద కాలువకు బుధవారం సాయింత్రం అధికారికంగా నీరు విడుదల చేశారు. ఆప్రాంత గ్రామాలైన తోపు గుంట, బాలాజిరావుపేట చీపినాపి, చవటపల్లి, దాచూరు గ్రామ రెవిన్యూ అధికారులు ఈ విషయం విధిగా సాయింత్రం గ్రామాలలో చాటింపు వేయించాలని కలువాయి తహసిల్దారు తెలియజేశారు. కాలువ పరిసరాలకు ప్రజలు ఎవ్వరు వెళ్లవద్దని నీటి ప్రవాహ ఉధృతి ఎక్కువగా ఉంటుందని ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున కాలువ పరిసరాలకు ప్రజలు వెళ్ళరాదని సాటింపు ద్వారా అధికారులు తెలియ పరచ వలసిందిగా తహసిల్దారు సంజీవ కుమారి కోరారు.

# రెగ్యులేటర్ మరమత్తుల కోసం రూ.5 కోట్లు

### రాష్ట దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



**నెల్లూరు, ఆగష్టు21 ప్రభాతవార్త. వైద్యం :** జిల్లాలో రైతులకు వరప్రదాయిని అయిన సోమశిల డ్యాం హెడ్ రెగ్యులేటర్ మరమత్తుల కోసం రాష్టముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ. 5కోట్లు మంజూరు చేశారని రాష్ట దేవాదాయ శాఖా మంత్రిఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. బుదవారం సంతపేటలోని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, క్యాంపు కార్యలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి ఆనం మాట్లాడుతూ సోమశిల జలాశయంఅభివృద్ధికి ముఖ్యమంత్రి నిధులు విడుదల చేయడం శుభపరిమాణమన్నారు. జిల్లా రైతాంగానికి ఇది ఒక వరమన్నారు. శరవేగంగా సోమశిల జలాశయం పనులు త్వరలోనే మొదలు కానున్నాయన్నారు. అధికారం చెపట్టిన రెండు నెలలోనే సోమశిల జలాశయం భద్రతపై ముఖ్యమంత్రి దృష్టి సారించారని తెలియచేశాడు. రాష్టంలోని రెండు భారీ జలాశయాలునెల్లూరు జిల్లాలో వున్నాయని గత ప్రభుత్వ హయంలో ఈ జలాశయాలను నిర్లక్ష్యం చేశారని మంత్రి ఆనం మండిపడ్డారు. గతంలో ముఖ్యమంత్రిగా వున్న జగన్ పోలవరం జలాశయాన్ని కూడా పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు. దీంతో కాఫర్ డ్యాం కోట్టుకుపోయిందని తెలిపారు. దాని పునర్‌నిర్మాణానికి కోట్లాది రూపాయిల నిధులు అవసరమవుతాయిని మంత్రి ఆనం వెల్లడించారు. పట్టిసీమ నుండి జలాలను తీసుకువచ్చే ప్రయత్నం గత ఐదేళ్లలో జగన్ చేయలేదని వివరించాడు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి నీటిని రాయలసీమకు పూర్తిగా ఇవ్వలేదన్నారు. భారిగా వరదలు వచ్చి నీరు సముద్రానికి పోయిన రాయలసీమ నెల్లూరు జిల్లాలో దాహర్తిని, రైతుల అవసరాలను మాత్రం తీర్చలేదని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆవేధన వ్యక్తం చేశారు. అన్నమయ్య డ్యాం తెగిపోయి ఆ నీరంతా సోమశిలకు వచ్చి చేరిందన్నారు. దీంతో భారీగా నీటిని విడుదల చేయడంతో ఆఫ్రాన్ దెబ్బతినదన్నారు. గత మూడెళ్లగా సోమశిల జలాశయానికి మరమత్తులు చేయాలని చెపుతూనే వున్నా జగన్ వాటిని బేఖాతరు చేశాడన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడంతో ఇప్పుడు ఆ కల నేరవేరుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా వచ్చి జలాశయాన్ని పరిశీలించడం ఎంతో సంతోషంగా వుందన్నారు. నెల్లూరు, సంగం బ్యారేజిలకు గత ప్రభుత్వం పెట్టిన పేర్లను తోలగించడం సమంజసమేనని మంత్రి ఆనం వక్కాణించాడు. గత ప్రభుత్వ హయంలో 10 శాతం పనులు మాత్రమే చేశారని తెలిపారు. దీంతో సోమశిల జలాశయం గేట్లు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఇది మరో అన్నమయ్య డ్యాం లాగా మారుతుందని ఆందోళన చేశాడు కాని టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు సోమశిల, కండలేరు జలాశయాలను సందర్శించారన్నారు. వంద రోజుల్లో అభివృద్ధి పనులు చేయాలని నిర్ణయించారని మంత్రి తెలియజేశాడు. కాని 70 రోజులలోనే ముఖ్యమంత్రి కూడా జలాశాయాన్ని సందర్శించారన్నారు. సత్వరమే ఆఫ్రాన్ మరమత్తుపనులు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించాడం కూడా జరిగిందన్నారు. క్లస్టర్ గేట్లతో పాటు ఇతరమరమత్తులకు నిధులను విడుదల చేస్తామని చంద్రబాబు హామీ ఇవ్వడం జరిగిందని ఆనం తెలిపారు. సోమశిలనుండి కండలేరుకు నీటిని అందించే హెడ్ రెగ్యులేటర్ మరమత్తుల కోసం రూ.5 కోట్లను మంజూరు చేయడంజరిగిందన్నారు. శ్రీశైలం జలాశయం నుండి సోమశిలకు నీరు వస్తుందని దీంతో జలాశయంలో నిటి నిల్వ ఇప్పటికే 26 టీయంసీలకు చేరిందని ఆనం తఎలిపారు. కండలేరులో నీరు లేకపోవడంతో సోమశిల నుండి 2 వేల క్యూసెక్కులనీటిని విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అక్కడ నుండి తిరుపతికి మంచినీటి సరఫరా చేస్తామన్నారు. వైసిపి పాలనలో సోమశిల హైలెవల్ కెనాల్ పనులు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. వైసిపి పరిపాలనలో మొదటి దశ కాకుండానే రెండో దశ పనులు గత ప్రభుత్వ హయంలో చేపట్టారని, అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకున్నారని, తెలిపారు. ఆనం సంజీవరెడ్డి హై లెవల్ కెనాల్ పనులు చేపట్టి పడమటి నాయుడు పల్లి, పోంగూరు రిజర్వాయర్‌లను పూర్తి చేసి మెట్ట ప్రాంతంలోని 20,000 ఎకరాలకు ఈ ఏడాది సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారాన్నరు. జగన్ ఎలాంటి అవగాహన లేకుండా అప్పట్లో నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. వాటినన్నింటిని ముఖ్యమంత్రి చంద్రబాబు సరి చేస్తున్నారన్నారు. జగన్ చేసిన నష్టాలను ఒక్కోక్కటిగా పూడ్చుకుంటూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా రాష్టంలో సుపరిపాలన అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు.

## ప్రాజెక్టులకు నల్లపురెడ్డి, గౌతమ్‌రెడ్డిల పేర్ల మార్పు అంటే ప్రజాస్వామ్యాన్ని అవమానించినట్లే



**నెల్లూరు, ఆగష్టు21 ప్రభాతవార్త-విద్య :** నెల్లూరు జిల్లాలోని సంఘం బ్యారేజీకి పెట్టిన మేకపాటి విక్రమ్‌రెడ్డి పేరు, నెలూరు బ్యారేజీకి పెట్టిన నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి పేర్లను తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవటం అంటే ప్రజా స్వామ్యాన్ని అవమానించినట్లేనని వైకాపా జిల్లా అధ్యక్షులు, తూర్పురాయలసీయ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. 1983లో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నల్లపురెడ్డి కృషిచేశారని, అలాగే జిల్లాలో సాగునీరు, తాగునీరుకు సంబందించిన అనేక ప్రాజెక్టుల నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. రాజకీయాల్లో నిస్వార్ధ సేవకునిగా నల్లపురెడ్డి కీర్తిఘడించారని గుర్తుచేశారు. రాష్టంలో జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చిన ఘనతకూడా నల్లపురెడ్డికే దక్కుతుందన్నారు. అలాగే స్వర్గీయ మేకపాటి గౌతమ్‌రెడ్డి ఎమె ల్యేగా, మంత్రిగా రాష్ట్రానికి మంచి పేరు తీసుకువచ్చారని, సౌమ్యునిగా మంచి గుర్తింపును సొంతం చేసుకున్న అతి కొద్దిమందిలో మేకపాటి ఒకరన్నారు. జిల్లాలోని సంఘం బ్యారేజీ, నెల్లూరు బ్యారేజీలు పూర్తిచేసే క్రమంలో మేకపాటి కీలకంగా వ్యవహరించి అందరి మన్ననలు అందుకున్నారన్నారు. అనతి కాలంలోనే మంచి నాయకునిగా గుర్తింపు తెచ్చుకున్నారని, ఆయన పరమపదించాక ఆయన గుర్తుగా సంఘం బ్యారేజీకి అందరి అంగీకారంతో మేకనాటి పేరును నామకరణం చేయటం జరిగిందన్నారు. కానీ నేడు ఎన్నికల్లో జిల్లాలో 10కి 10 ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలను గెలుచుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రభుత్వం జిల్లా వాసుల మనోబావాలు దెబ్బతీసేలా ప్రాజెక్టుల పేర్లు మార్చేందుకు పూనుకోవటం మంచి పద్దతి కాదని హితవు పలికారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం పునరాలోచించుకోవాలని కోరారు. కాదని ప్రాజెక్టులకు వారి పేర్లను తోలగిస్తే తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ వారి పేర్లను పెట్టడం జరుగుతుందన్నారు.

## రేపటి నుండి గ్రామసభలు

**చేజర్ల ఆగష్టు 21 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో ఎంజి ఎన్ఆర్‌జిఎస్ సంబందించి 2024, 2025 ఆర్దిక సంవత్సరంకి సంబందించి ఈనెల 23 వ తేది నుండి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపిడిఓ విజయలలిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చేజర్ల మండలంలోని 26 గ్రామ పంచాయితీలలో 23 వతేది శుక్రవారం గ్రామ సచివాలయం వద్ద పంచాయితీ కార్యదర్శల ఆద్వర్యంలో నూతన పనులకు సంబందించి ఉపాధీహామి గ్రామసభలు నిర్వహించి పనులు ఆమోదం కొరకు రాష్ట ప్రభుత్వం తెలియజేసిందని అన్నారు. ఈగ్రామ సభలలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొని గ్రామంలో అవసరమైన పనులను ఆమోదం తెలుపుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఇంజనీరింగ్ విద్యార్థి మోటార్‌బైక్ చోరీ

**కావలి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** కావలి పట్టణ నార్తు జనతాపేటలో వుంటున్న పులిబండ్ల వినీత్‌కుమార్ మోటార్‌బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. తాను వుంటున్న రూమ్ వద్ద మోటార్‌బైక్‌ను పార్క్ చేసి వెళ్లాడు. వచ్చి చూసే లోపల మోటార్‌బైక్ కనిపించకపోవడంతో బుధవారం కావలి టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేవాదాయశాఖ భూముల పరిరక్షణ కమిటీ సమావేశం



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల ఆస్తులు, భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరు వారి ఛాంబర్‌లో జిల్లా స్థాయి దేవాదాయ శాఖ భూముల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆలయాల పరిధిలో అన్యాక్రాంతమైన ఆస్తుల పరిరక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. ఆత్మకూరులోని కొలగాని రామయ్య చౌల్ట్రీ భూముల ఆక్రమణ, దుకాణాల తొలగింపుపై దృష్టి సారించాలన్నారు. తొలుత దుకాణాలను తొలగించాలని సూచించారు. పేదలు ఆక్రమించి వుంటే వారికి ప్రత్యామ్నయంగా ప్రభుత్వ స్థలాలను మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ఆలయాల పరిధిలో ఆస్తుల పరిరక్షణకు కమిటీ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ఎఎస్పి సౌజన్య, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ జె. శ్రీనివాసరావు, డిపివో సుస్మిత, ఆత్మకూరు ఆర్డీవో మధులత, కావలి ఆర్డీవో శీనానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 1న తుమ్మలపెంట రోడ్డుకు శంఖుస్థాపన




**కావలి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** వైసిపి పాలనలో ఐదేళ్ల పాటు నిర్లక్ష్యానికి గురై ఎంతో మంది ప్రాణాల్ని బలిగొన్న తుమ్మలపెంట రోడ్డుకు సెప్టెంబరు 1వ తేది శంఖుస్థాపన చేసి రోడ్డుకు మోక్షం కలిగించబోతున్నామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణ ట్రంకురోడ్డులో వున్న సెల్ఫీ పాయింట్ వద్ద ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడా రు. తుమ్మలపెంట రోడ్డు పనులు సెప్టెంబరు 1వ తేది ప్రారంభిస్తున్నామన్నారు. నాలుగు నెలల వ్యవధిలో రోడ్డును పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు శంఖుస్థాపన సమయంలో కావలి నుండి తుమ్మలపెంట వరకు 3 వేల మందితో పాదయాత్ర చేపడుతున్నానన్నారు. ప్రతి గ్రామం నుండి పెద్దఎత్తున గ్రామస్తులు ఈ పాదయాత్రలో వారి గ్రామం వద్దకు వచ్చినప్పుడు కలుసుకోవడం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి, టిడిపి కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, మాజీ కౌన్సిలర్ తోట వెంకటేశ్వర్లు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## 9 వందల మంది బాలకలకు, 20 మంది మహిళా టీచర్లకు ఒక్క బాత్‌రూం

### పరదాల చాటే బాలికలకు బాత్‌రూం

### కరుణించమ్మ ప్రశాంతమ్మ !

**బుచ్చి ఆగష్టు 21 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని బెజవాడ బుజ్జమ్మ బాలికల ఉన్నత పాఠశాల అంటే మంచి పేరు ఉంది. ఈ పాఠశాలలో సుమారు 9 వందల మంది బాలికలు చదువుకుంటున్నారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తారు. ప్రతి సంవత్సరం పదో తరగతిలో జిల్లాలో మంచి స్థానం సాధిస్తారు. 2023 సంవత్సరంలో కూడా జిల్లాలో ద్వితీయ స్థానం సాధించారు. కాని ఈ పాఠశాలలో చదువుకుంటున్న బాలికల పరిస్థితి, మహిళా టీచర్ల పరిస్థితి చూస్తే అయ్యో అని పిస్తుంది. ఈ పాఠశాలలో కేవలం ఒక్క గది బాత్‌రూం, పిల్లలందరు పక్కనే ఖాళీ స్థలంలో పరదాల కట్టుకొని ఖాళీ స్థలాన్ని బాత్ రూంగా ఉపయోగించుకుంటున్నారు. ఆ సంఘటన చూస్తే ఆడపిల్లల గల తల్లి దండ్రులకు గుండె చెరువు అవుతుంది. ఎమ్మెల్యే, జిల్లా విద్యాశాఖాధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఈవిషయమై బుధవారం తెలుగుదేశం నాయకులు వింజం రామానాయుడు పాఠశాల ప్రధానోపాధ్యా యులతో వెళ్ళి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతు గత ప్రభుత్వం హాయంలో నాడు, నేడు నిదులతో పాఠశాలలు అభి వృద్ధి అని బాహాటంగా చెప్పారు. మరి ఈ పాఠశాల పరిస్థితి ఎందుకు ఇలా ఉందని ఆయన ప్రశ్నించా రు. ఈవిషయం కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొని వెళతానని చెప్పారు. పాలకులు, అధికారులు ఈవిషయమై స్పందించాల్సిన అవసరం ఎంతైనా వుంది.





## చిన్నారులకు పౌష్టికాహారం అందజేయాలి



**కోవూరు , ఆగస్టు 21 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాబుద్ధులు అందుకుంటున్న చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందజేయాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఆయన చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సమపాళ్లలో అందించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులు, బాలింతలు కూడా పౌష్టికాహారం అందజేయడమే కాకుండా వారు దానిని సక్రమంగా సద్వినియోగం చేసుకునేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. కేంద్రాల్లో చదివే చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను పునరాలోచించాలి



**కోవూరు , ఆగస్టు 21 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాకు సోమశిల ప్రాజెక్టు రావడంలో కీలకపాత్ర పోషించి రైతాంగానికి నీటి కొరత లేకుండా చేసిన అపర భగీరథుడు , అసెంబ్లీ టైగర్ దివంగత నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరును నెల్లూరు బ్యారేజీకి తొలగించిన విషయంలో ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునః పరిశీలించాలని జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత అన్నారు. కోవూరులో బుధవారం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నెల్లూరు బ్యారేజీకి దివంగత నేత నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరును నామకరణం చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెల్లూరు బ్యారేజీకి పెట్టిన శ్రీనివాసులురెడ్డి పేరును తొలగించాలని నిర్ణయం వలన జిల్లాలోని రైతాంగం పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు ఆవేదన చెందుతున్నారన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుని ఆ మహనీయుని పేరు నెల్లూరు బ్యారేజీకి ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరుతున్నారు.

## రేపు మండలంలోని అన్ని పంచాయితీలలో ఉపాధి గ్రామసభలు



**రాపూరు, ఆగష్టు21ప్రభాతవార్త :** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కోణిదల పవన్ కళ్యాణ్ మరియు శ్రీ పోట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ఆనంద్ ఆదేశాల మేరకు శుక్రవారం రాపూరు మండలంలోని అన్ని పంచాయితీలలో మహాత్మాగాంధి జాతియ ఉపాధిహామీ పథకంపై గ్రామ సభలు నిర్వహించనున్నట్లు రాపూరు ఇన్‌చార్జ్ యంపీడీఓ శివ బాస్కర రావు బుదవారంతెలిపారు. మండలంలోని 21 గ్రామ పంచాయి తీలలో ఉదయం 12 గ్రామ పంచాయితీలలో, మద్యాహ్నం 9 గ్రామపంచాయితీలలో ఈ గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభలో ఉపాధి పథకంలో గ్రామాలలోచేపట్టబోయే పనులను ఎంపిక చేసి గ్రామ సభ పనులకు తీర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమానికి యంపీపీ, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్‌లతో పాటు అందరు యంపీటీసిలు, గ్రామ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రత్యేక గ్రామ సభలు నిర్వహణ

**నెల్లూరు అర్బన్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అందరు జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారులు, జిల్లా ప్రజా పరిషత్, జిల్లా పంచాయితీ అధికారులు, ప్రాజెక్టు డైరెక్టర్, డ్వామా, డివిజనల్ పంచాయితీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, విస్తరణాధికారి (పిఆర్ అండ్ ఆర్‌డి)లు, పంచాయితీ కార్యదర్శులు, ఏపిఓ (ఎన్ఆర్ఇజిఎస్)లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీలలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పథకమునకు సంబంధించి ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి, సదరు గ్రామ సభలలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పథకం క్రింద పనులు చేయు కూలీల హక్కులు, అర్హతలపై అవగాహన కల్పించుట, సోషల్ ఆడిట్ ప్రాముఖ్యత తెలియజేయుట, ఇప్పటికే మంజూరు చేయబడిన, పురోగతిలో ఉన్న పనుల వివరాలను ప్రజలకు తెలియపరచుటతో పాటు 2024-25 సంవత్సరంలో చేయాల్సిన కొత్త పనుల కోసం ప్రతిపాదనలు ఆమోదింపజేయవలెనని ఆదేశించారు. గ్రామ సభల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాలు జారీ చేయుచూ, గ్రామ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనుటకు, గ్రామ పంచాయితీ పరిధిలోని అందరు ప్రజాప్రతినిధులు, రైతులు, కూలీలు, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ మేట్లు అందరూ పాల్గొనువిధముగా గ్రామాలలో రెండు రోజుల ముందుగానే దండోరా, ఇతర విధములుగా ప్రచారం కల్పించవల్సిందిగా ఆదేశించారు. అందువల్ల జిల్లాలోని అందరు పంచాయితీ కార్యదర్శులు, ఏపిఓ (ఎన్ఆర్ఈజిఎస్)లు, విస్తరణాధికారి, (పిఆర్అండ్ఆర్‌డి)లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డివిజనల్ పంచాయితీ అధికారులు ఉప ముఖ్యమంత్రి జారీ చేసిన సూచనలను, కమిషనర్ పంచాయితీ రాజ్ వారు 14న జారీ చేసిన సర్క్యులర్‌లోని ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ప్రత్యేక గ్రామ సభ నిర్వహించాల్సిందిగా కోరారు.

## ఉదయగిరి మండలంలో రెండు బైకులు డి వ్యక్తులకు గాయాలు



**ఉదయగిరి, ఆగష్టు 21, ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం గుడి నరవ గ్రావ సమీపాన రెండు బైకులు ఒకదానికొకటి ఎదురుగా ఢీకొన్న సంఘటనలో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఉదయగిరి నుండి చెందిన రవీంద్ర తన గ్రామానికి వెళుతుండగా కొత్తపల్లి నుండి ఉదయగరికి వస్తున్నా ఫనీంద్ర రమణయ్య బైకు ఢీకొని రోడ్డు మీద పడడంతో ముగ్గిరికి గాయాలయ్యాయి ఇందులో గుడినరవ్వకు చెందిన రవీంద్రకు కాలికి తీవ్ర గాయం కావడంతో 108 కు సమాచారం ఇవ్వగా ఆంబులెన్స్ లో అతన్ని చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## జనసేన సత్తా చూపిస్తాం

**మనుబోలు, ఆగష్టు 21, ప్రభాతవార్త :** గత ఐదు సంవత్సరాల్లో సర్వేపల్లి నియోజకవర్గంలో వైకాపా ప్రభుత్వ హయాంలో సర్వేపల్లి శాసనసభ్యులుగా, మంత్రిగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేసిన అక్రమాలు, అన్యాయాలు బయటకు లాగి జనసేన సత్తా ఏమిటో చూపిస్తామని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జీ బి.సురేష్‌నాయుడు తెలిపారు. మండల కేంద్రమైన మనుబోలు తహశీల్దార్ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి కొత్త తహశీల్దార్ సీహెచ్ సుబ్బయ్యను కలుసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌ను పరిచయం చేసుకుని శాలువా కప్పి మర్యాదపూర్వకంగా చర్చించారు. అనంతరం మీడియాతో సురేష్ మాట్లాడుతూ జగనన్న కాలనీలో వైకాపా చేసిన అక్రమాలు, భూదందాలు, భూకబ్జాలు వెలికితీస్తామని సురేష్ తెలిపారు. ముఖ్యంగా గోవర్ధన్‌రెడ్డి చేసిన అక్రమాలను బయటపెడతామని తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు పెనుబాక ప్రసాద్, మహిళా అద్యక్షురాలు జి.వాణి భవాని మీడియాతో మాట్లాడారు. వీరి వెంట జనసేన కార్యదర్శి ఎస్‌కే కరిముల్లా, సెక్రటరీ ఎస్‌కే జకీర్, మహిళా అధ్యక్షురాలు కంటే లక్ష్మీ, కంటే సుధాకర్, పార్టీ నాయకులు హోటల్ పవన్, పోలిశెట్టి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేకతను చాటిచెప్పే 70వ పుట్టిన రోజు

### చిరంజీవి యువత మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతాల

**కావలి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మెగాస్టార్ చిరంజీవికి గురువారం 70వ పుట్టిన రోజు ఒక ప్రత్యేకతను చాటిచెబుతుందని చిరంజీవి యువత మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు తెలిపారు. కావలి పట్టణ వెంకటేశ్వర థియేటర్ వద్ద మెగాస్టార్‌కు ముందస్తుగా బుధవారం రాత్రి జన్మదిన కేక్‌ను చింతాల కట్ చేశారు. అభిమానులకు కేక్‌ను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాకు. మెగాస్టార్ 70వ పుట్టిన రోజు ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. చిరంజీవి సోదరుడు పవన్‌కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా గద్దెనెక్కడం జరిగిందన్నారు. మెగాస్టార్ కుమారుడు రామ్‌చరణ్ అంతర్జాతీయ స్థాయిలో ఒక మంచి గుర్తింపు పొందారన్నారు. అంతేకాకుండా పిఠాపురంలో పేద ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని రామ్‌చరణ్, ఉపాసన దంపతులు సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను నిర్మించేందుకు స్థల సేకరణ కూడా చేశారన్నారు. అందువల్ల మెగాస్టార్‌కు ఈ పుట్టిన రోజు ఓ ప్రత్యేకత అన్నారు. గురువారం కావలి వెంకటేశ్వర థియేటర్‌లో ఇంద్ర సినిమా, మానస థియేటర్‌లో సాయంత్రం శంకర్‌దాదా యంబిబిఎస్ సినిమాను ప్రదర్శించడం జరుగుతుందని చింతాల తెలిపారు. ఫ్యాన్స్ ఈ సినిమాలు చూడాలని పిలుపునిచ్చారు.

## బంద్ ఊసే లేదు

**మనుబోలు, ఆగష్టు 21, ప్రభాతవార్త :** దేశంలో తలపెట్టిన బంద్ ప్రభావం బుధవారం మండలంలో ఎక్కడా కనిపించలేదు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బచావో పేరుతో దేశ వ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. కేవలం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మాత్రమే మూతపడ్డాయి. తహశీల్దార్, మండల పరిషత్, బ్యాంకులు యధావిధిగా పని చేశాయి. బస్సులు, ఆటోలు రాకపోకలు సాగించాయి. కేవలం బడులు మాత్రమే మూతవేశారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి మండలంలో ఏ ఒక్క నాయకుడు బంద్ నిర్వహించలేదు.

## బిటిఎ సభ్యత నమోదుకు విశేష స్పందన



**సీతారామపురం ఆగష్టు 21 ప్రభాతవార్త :** సీతారామపురం ,బసినేనిపల్లి, అయ్యవారిపల్లి, వోగురువాండ్లపల్లి, కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలు మోడల్‌స్కూల్స్ లో బిటిఎ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాక్షులు పి.లక్ష్మయ్య మాట్లాడుతు పాఠశాల విద్య అన్ని రకాలుగా కునారిల్లిపోవడానికి 117 జీవో కారణమని దానిని రద్దు చేసిన తరువాతే సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలని అప్పటి వరకు సర్దుబాటు ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అద్యక్షులు మణిసుబ్బు మాట్లాడుతు ప్రతి పాఠశాలకు ఐఎఫ్‌టి ప్యానల్స్ అందించి గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు. బిటిఎ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ మాట్లాడుతు సర్దుబాటు ప్రక్రియలో అవకతవకలు లేకుండా సజావుగా అందరికి సమన్యాయం జరిగే విధంగా సర్దుబాటు చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి జ్యోతి శ్రీనివాసులు మాట్లాడుతు నెల్లూరు జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం బహుజన టీచర్స్ అసోసియేషన్ ముందుండి పోరాడుతుందని ఉపాధ్యాయులు ఆదరించాలని కోరారు. సీతారామపురం మండల ప్రధాన కార్యదర్శి కెకె రాజు మాట్లాడుతు మండలంలో బిటిఎ చక్కగా పనిచేస్తుందని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి ముందుంటుందని దానికి నిదర్శంగానే ఈరోజుల క్యాంపైన్‌లో ఎక్కువ మంది సభ్యత్వం నమోదు స్వీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజశేఖర్, నెల్లూరు నగర అద్యక్షులు ఖాజారహమత్తుల్లా, దుత్తలూరు మండల బాద్యులు వెంకట ముని, సుభాన్, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన చేయకుండా ఎస్సీ వర్గీకరణ తీర్పు అన్యాయం దళిత యూత్ నేతలు

**కావలి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** కులగణన చేయకుండా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు చెప్పడం అన్యాయమని దళిత యూత్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా దళిత యూత్ ఆధ్వర్యంలో బుధవారం కావలిలో పాఠశాలల, కళాశాలల బంద్ చేయించారు. కావలి పట్టణ ఏరియా వైద్యశాల వద్ద వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయ్‌భాస్కర్, సింహాద్రి, రాజాసుందరం, బాలకృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు చెప్పడం దళితుల మధ్య చిచ్చు పెట్టడమేనన్నారు. రెండు, మూడు లక్షల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా ఇలాంటి తీర్పులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. వర్గీకరణ వద్దు రా...కలిసుంటే బాగుంటుంది, వర్గీకరణ మాకొద్దు అంటూ నినాదాలు చేశారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన



**కందుకూరు, ఆగష్టు 21, ప్రభాతవార్త :** పట్టణంలో మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి సంయుక్త నేతృత్వంలో కందుకూరు పట్టణ పోస్టాఫీసు సెంటర్లో భారత్ బంద్‌లో భాగంగా ఎస్సీ నాయకులు రోడ్డుపై మానవహారంగా నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చనమాల వెంకటేశ్వర్లు, చనమాల శ్రీధర్, పాలేటికోటి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఆగేంతవరకు తమ కార్యచరణ గ్రామ స్థాయి నుండి దేశ స్థాయి వరకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. నిరసనకు ముందుగా వారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు, రాజ్యాంగ స్ఫూర్తికి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకమని వారు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బొట్లగుంట శ్రీను, నల్లపు చంద్రశేఖర్, బండి భగత్ సింగ్, కే.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పెరిగిపోయిన శునకాల బెడద

**ఉలవపాడు, ఆగష్టు 21, ప్రభాతవార్త :** గత ఎనిమిది సంవత్సరాలుగా శునకాల నిర్మూలన లేకపోవడంతో గ్రామాల్లో శునకాలు పెరిగిపోయాయి. ప్రజలు రాత్రి వేళ బయటకి రావాలంటే భయపడుతున్నారు. పిల్లలు ఆడుకోవాలంటే భయపడుతున్నారు. శునకాల వల్ల ఎక్కడా గాయపడతామన్న భయాందోళనతో ప్రజలు బిక్కుబిక్కు మని కాలం గడుపుతున్నారు. గతంలో శునకాల నిర్మూలనకు గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు చేపటిటన వాటి నిర్మూలన చేసే వారు ప్రస్తుతం గ్రామానికి వెయ్యి శునకాలకు పైగా ఉన్నాయి. ఉలవపాడు మండల పరిధిలో గ్రామాల్లో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. చర్చిలకు వెళ్లాలన్నా భయపడుతున్నారు. కుక్క కాటుకు ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాక్సిన్ ఉన్నట్లు ప్రభుత్వ వైద్యాధికారులు తెలియజేశారు. వ్యాక్సిన్ ఉన్న కూడా ఎవరి జాగ్రత్తలో వారు ఉండాలి కాబట్టి గ్రామ పంచాయతీ అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు అంటున్నారు.

## నాగులవరంలో ఉత్తరక్రియలకు హాజరైన ఎమ్మెల్యే



**బిట్రగుంట, ఆగస్టు 21 ప్రభాతవార్త :** బోగోలు మండలం నాగులవరం గ్రామంలో టిడిపి నేత కాంద్ర రఘురామనాయుడు తల్లి కాంద్ర రాగమ్మ ఉత్తరక్రియల్లో బుధవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. రాగమ్మ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం కుటుంబ సభ్యులు, బంధుమిత్రు లకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.నాగేశ్వరరావు, ఎల్.సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇఒ-1 జానకిరామ్‌కు వైఎస్ఆర్‌టిఎఫ్ సన్మానం



**అనంతసాగరం, ఆగస్ట్ 21ప్రభాతవార్త:** అనంతసాగరం మండల విద్యాధికారి ఎం.వి.జానకిరామ్ స్వాతంత్య దినోత్సవం సందర్భంగా నెల్లూరులోని పోలీస్‌పేరెడ్ మైదానంలో రాష్ట్ర పురపాలక శాఖామంత్రి పొంగూరు నారాయణ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఎంఇఒగా విశిష్ట సేవా పురస్కారం అందుకున్న విషయం తెలిసిందే. ఈసందర్భంగా బుధవారం వైఎస్ఆర్‌టిఎ రాష్ట్ర కార్యదర్శి మెట్టుకూరు సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డేనియల్, మండల అధ్యక్షురాలు నీరుకట్టు శ్రీలత, ఎంఇఒ జానకిరామ్‌ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అనుబంధ ఉపాది హామీకి ప్రాముఖ్యతనివ్వండి - ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు



**లింగసముద్రం(కందుకూరు), ఆగష్టు 21, ప్రభాతవార్త :** జాతీయ ఉపాధి హామీ పథకంలో రైతులకు ఉపయోగపడే వ్యవసాయ అనుబంధ పనులకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు పేర్కొన్నారు. మండల కేంద్రమైన లింగసముద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 2024-25 సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పనులు గుర్తింపుకు పలు శాఖల అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23 నుండి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనుల గుర్తించడం, పంచాయతీ తీర్మాణం చేయడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీలకు కేటాయించబడిన అధికారులు వ్యవసాయ అనుబంధ పనులతో పాటు సిమెంటు రోడ్లు నిర్మాణం, డ్రైనేజీలు తదితర పనులను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ రామసుబ్బారావు, ఎంఈఓ రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాగర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్స్, ఏపీఎం సింహ్యాద్రి, ఏపీవో భాష, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి : పర్యావరణాన్ని పరిరక్షించండి 'నేలతల్లి కోసం మొక్కలు నాటడం' కార్యక్రమం




**వలేటివారిపాలెం ఆగష్టు 21, ప్రభాతవార్త :** పర్యావరణాన్ని పరిరక్షించాలని కందుకూరు కృషివిజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డా॥ ప్రసాద్‌బాబు ప్రజలకు జ్ఞప్తిచేశారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, చెట్లను పరిరక్షించాలని డా॥ ప్రసాద్‌బాబు ప్రజలకు సూచించారు. తద్వారా కాలుష్యాన్ని నివారించొచ్చన్నారు. ఆరోగ్య సమాజ స్థాపనకు దోహదం చేస్తుందని ఆయన వరించారు. ఇందుకోసం 'నేలతల్లి కోసం మొక్కలు నాటడం' అనే కార్యక్రమం కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతుందన్నారు. ఈ సెప్టెంబరు చివరకు 80కోట్ల మొక్కలు, వచ్చే మార్చి నాటికి 140కోట్ల మొక్కల నాటడం భారత ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ మేరకు గత జూన్ 5న జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించినట్లు గుర్తుచేశారు. ఈ లక్ష్యసాధనకు ప్రజలు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా కృషిచేయాలని డాక్టర్ సూచించారు. ఇందులో బాగంగా బుధవారం మండలంలోని శాఖవరంలో స్థానిక రైతు సేవాకేంద్రం, జిల్లాపరిషత్ పాఠశాల ఆవరణలో సుమారు 200 మునగ మొక్కలును రైతుమహిళలు, విద్యార్థినిలుచే నాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లును పెంచడం వలన వాతావరణ కాలుష్యం తొలగిపోతుందన్నారు. స్వచ్ఛమైన గాలి పీల్చడం వలన ఆర్యోగసమాజం ఏర్పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డా॥వెంకటేష్, డా॥గౌతమి, డా॥నీహారిక, మయాంక్, డా॥జ్యోతి, వ్యవసాయ సహాయకులు గౌతిమి తదితరులు పాల్గొన్నారు.

## ప్లోరైడ్ వ్యాధుల నుండి ఎస్సి, ఎస్టీల ప్రజలను రక్షించాలని జేసికి వినతి పత్రం అందజేసిన కొప్పాల రఘు




**నెల్లూరు అర్బన్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** పొదలకూరు మండలం పరిధిలో పలు గ్రామాల దళిత ప్రజలను పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ వ్యాధి నివారణపై నిపుణుల కమిటీ వేసి శాశ్వత త్రాగునీటి విముక్తి కల్పించాలని బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కెకె కార్తీక్ గారిని కార్యాలయం ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు కొప్పాల రఘు, సీనియర్ దళిత నేత అరుణ కృపాకర్ రావు, ఎస్సి, ఎస్టి పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దుద్దు రమేష్, బహుజన సంఘం జిల్లా అధ్యక్షులు బివి శేషయ్య కలిసి వినతి పత్రం అందజేశారు. పొదలకూరు మండలం అంకుపల్లి గ్రామ సమీపంలోని కాలనీ, గిరిజన కాలనీల్లో సుమారు 150 కుటుంబాల్లో 550 మందికి పైగా నివసిస్తున్నారు. నాలుగేళ్లుగా ఫ్లోరైడ్ నీరు తాగుతూ ఇబ్బందులు పడుతున్నారు. 2006లో ఊచపల్లిలో నీరు కలుషితమై మూత్ర పిండాల వ్యాధులతో పలువురు మృతి చెందారని ఊచపల్లి, పులికల్లు, వెంకటాపురం, పర్వతాపురం కాలనీతో పాటు అంకుపల్లి రెండు కాలనీల్లో ఫ్లోరైడ్ ప్రభావంతో ఎక్కువ మంది వివిధ వ్యాధులతో వంకర తిరిగిన కాళ్లతో ఇబ్బందులు పడుతున్నారు. ఎస్సి కాలనీలో బోరు వేసి ఆ నీటిని ట్యాంకునకు మళ్లిస్తున్నారు. ఆ నీటిని తాగినప్పటి నుండి అనారోగ్య భారిన పడుతున్నారని తెలిపారు. ఈ యొక్క గ్రామాలలో నివాసాలు ఉంటున్న దళిత గిరిజన ఇతర వర్గాల ప్రజలు బోరు నుండి వచ్చే కలుషిత నీటితో 1.8 వరకు ఉన్న నీటిని త్రాగి ఫ్లోరైడ్ బారినపడి కాళ్లు, వేళ్ల వంకర్లు పోయి పళ్ళు గారాలు పట్టి మూత్రపిండాల వ్యాధితో పలువురు అనారోగ్యబారినపడుతున్న దళిత ప్రజలను ఫ్లోరైడ్ వ్యాధుల నుంచి విముక్తి చేయుటకు ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికపై తక్షణ చర్యలు చేపట్టాలి. ఫ్లోరైడ్ వ్యాధులు నివారణపై మేధావులు నిపుణులు కమిటీ వేసి కండలేరు జలాశయం నుంచి శాశ్వత త్రాగునీటి పరిష్కారం కల్పించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు జయప్రద, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, బాబు, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## సేవా సదన్ ఆధ్వర్యంలో కేరళ వరద బాధితులకు రూ.6వేలు సహాయం



**కందుకూరు, ఆగష్టు 21, ప్రభాతవార్త :** సేవా సదన్ రాష్ట్ర సంఘం తరుపున రాష్ట్ర అధ్యక్షులు నాగిశెట్టి మాల్యాద్రి బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ నాయకులు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పొకూరిమాలకొండయ్యకు రూ.6వేలు నగదును కేరళ వరద బాధితుల సహాయార్ధం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలతో అతలాకుతలమైన ప్రజాజీవనం స్తంభించినటువంటి కేరళను ఆదుకోవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. ప్రతి ఒక్కరూ కేరళ కన్నీటిని తుడవడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని నాగిశెట్టి మాల్యాద్రి కోరారు. ఈ కార్యక్రమంలో సేవా సదన్ సోషల్ మీడియా అధ్యక్షులు కట్ట యేసునాథం, ఉపాధ్యక్షులు సులోచన, ప్రధాన కార్యదర్శి శంకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుల సహకారంతో నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సదన్ బాధ్యులతో పాటు, సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు షేక్ హుస్సేన్, సామాజిక వేత్త బి.వెంకటేశ్వర్లు, జాలయ్య, ఏఐటీసీ నియోజకవర్గం కార్యదర్శి ఆనంద్ మురళి, లక్ష్మీనారాయణ, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నివేశన స్థలాలు మంజూరు చేయండి



**కందుకూరు, ఆగష్టు 21, ప్రభాతవార్త :** నియోజకవర్గంలో నిరుపేదలైన యానాది సామాజిక వర్గం వారిని గుర్తించి ఇళ్ల స్థలాలు మంజూరు చేయించాలని బుధవారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని ఆయన క్యాంపు కార్యాలయంలో యానాది సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్డీఏ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, తప్పకుండా యానాదులకు ఇళ్ల స్థలాలు ఇప్పించి ఇళ్లు కూడా కట్టించడం జరుగుతుందని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు చేవూరి దుర్గా ప్రసాద్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు కోమరగిరి మాల్యాద్రి, ఉపాధ్యక్షులు యాటగిరి ప్రసాదరావు, జిల్లా మహిళా అధ్యక్షులు మల్లవరపు సీత, చలంచర్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు సిఐగా సుధాకర్‌రెడ్డి

**కోవూరు ఆగష్టు 21 ప్రభాతవార్త :** కోవూరు సర్కిల్ ఇనస్పెక్టర్‌గా పి.సుధాకర్‌రెడ్డి బుధవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు రేంజి విఆర్‌లో ఉన్న ఆయన కోవూరు సిఐగా బాధ్యతలు చేపట్టారు. ఆయనను కోవూరు ఎస్ఐ రంగానాద్‌గౌడ్ ఆద్వర్యంలో సిబ్బంది శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.

## అక్రమ విద్యుత్‌పై విజిలెన్స్ దాడులు - 42 కేసులు నమోదు

**నెల్లూరు, ఆగష్టు 21, ప్రభాతవార్త- వైద్యం :** అక్రమ విద్యుత్ వినియోగంపై బుధవారం తనిఖీ చేసి 2.3 లక్షల అపరాధ రుసుం విధించామని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు జగదీష్ సుధాకర్‌లు తెలిపారు. ఈ దాడులలో నెల్లూరు ఏపీ ఎస్పీడీసీఎల్ విజిలెన్స్ విభాగం, ఏపీటీఎస్ విభాగం వారు పాల్గొన్నారు. జిల్లాలో పొదలకూరు, సైదాపురం, గూడూరు గ్రామాల్లో నెల్లూరు టౌన్ పరిసర గ్రామాల్లో విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న అదనపు లోడ్ ఉపయోగించుకుంటున్న ఇల్లు, దుకాణాలపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుము విధించామన్నారు. విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గ్రామసభలు విజయవంతం చేయండి



బిట్రగుంట, ఆగస్టు 21 ప్రభాతవార్త : బోగోలు మండలంలోని గ్రామ పంచాయతీలలో ఈ నెల 23వ తేదిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన గ్రామసభలను ఉపాధి హామీ కూలీలు, రైతులు, ప్రజలు పాల్గొనేలా ప్రజాప్రతినిధులు కృషి చేసి విజయవంతం చేయాలని ఎంపిడివో వెంకట సుబ్బారావు ఆదేశించారు. బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ పనులకు సంబంధించిన గ్రామసభలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామసభలలో ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొని గ్రామ అభివృద్ధికి కావాల్సిన పనుల జాబితాను తయారు చేసి గ్రామసభ తీర్మానాన్ని ఉన్నతాధికారులకు పంపించాలని సూచించారు. తహశీల్దార్ మలిశెట్టి సురేష్‌బాబు మాట్లాడుతూ గ్రామసభలు పటిష్టంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం కార్యాలయ ఆవరణలో అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎపివో శ్రీనివాసులు, పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాతబిట్రగుంటలో అన్నదానం



**బిట్రగుంట, ఆగస్టు 21 ప్రభాతవార్త :** బోగోలు మండలం పాతబిట్రగుంటలోని శ్రీ షిర్డీ శేషసాయిమందిరంలో బుధవారం మాజీ సర్పంచ్ ఉప్పుటూరి వెంకట సుబ్బయ్య తృతీయ వర్ధంతిని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు అన్నదానం, వస్త్రదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కె.బ్రహ్మానందంతో పాటు వెంకట సుబ్బయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేద అంత్యక్రియలకు రూ.5 వేలు అందజేసిన వేలూరు జయచంద్రనాయుడు



**కావలి రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** కావలి పట్టణం తుఫాన్‌నగర్ జంగాల కాలనీలో నివాసం వుంటున్న నిరుపేద వెంకట శేషయ్య(43) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర అభ్యర్థనతో కావలి పట్టణం ప్రముఖ వ్యాపారవేత్త వేలూరు జయచంద్రనాయుడు వెంటనే స్పందించి అంత్యక్రియల నిమిత్తం 5 వేల రూపాయలు సురేంద్ర ద్వారా మృతుడి భార్య అంకమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ వెంకట శేషయ్య కొన్ని సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో ఇంటికి పరిమితం కావడం జరిగిందని తెలిపారు. వారి కుమార్తెను సంయుక్త సేవా సంస్థ ద్వారా కావలి అంబికా మెడికల్ అధినేత యం.నితిన్‌కుమార్, నిఖిల సహకరంతో చదివిస్తూ సంరక్షణ అందిస్తున్నామని తెలిపారు. గత రెండు నెలలుగా వెంకట శేషయ్య ఆరోగ్యం పూర్తిగా క్షీణించి ఈ రోజు మృతి చెందాడన్నారు. వీరి గురించి తెలియజేసిన వెంటనే స్పందించి సహాయం అందజేసిన వేలూరు జయచంద్రనాయుడుకు సంయుక్త సేవా సంస్థ ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.

## గ్రామసభలను తూతూ మంత్రంగా కాకుండా పకడ్బందీగా నిర్వహించాలి



**కావలి రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులకు సంబంధించి ఈ నెల 23వ తేది గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామసభలు తూతూ మంత్రంగా కాకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు టి.మాల్యాద్రి డిమాండ్ చేశారు. బుధవారం కావలి మండల అభివృద్ధి అధికారికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కావలి కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం మాల్యాద్రి మాట్లాడారు. ఈ నెల 23వ తేది రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామసభలలో ఉపాధి హామీ పనులు ఏమేమి చేయాలో తెలియజేస్తే వాటిని 2021-25 ఆర్థిక సంవత్సరాలలో అమలు చేయడానికి కృషి చేస్తామని చెప్పిందన్నారు. ఈ గ్రామసభలు తూతూ మంత్రంగా కాకుండా గ్రామాలలో డప్పు వేయించి ప్రచారం చేసి వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, రైతుల ద్వారా గ్రామానికి ఏమి ఉపయోగమో తెలుసుకుని అర్జీలు స్వీకరించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో మురుగునీరు పోయే విధంగా, స్మశానాలకు రోడ్లు, సాగునీటి పారుదల కాలువలు, పేద ప్రజలు నివసించే ప్రాంతాల్లో మెరకచేయడం వంటి పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘం మండల కార్యదర్శి యం.రాధాకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీతరెడ్డితోట గ్రామస్తులకు మంచినీటి వసతి



**ముత్తుకూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** మండలంలోని పెడతాపోలూరు పంచాయితీలోని సీతరెడ్డితోట గ్రామస్తులకు సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ గ్రామస్తులకు మంచినీటి సదుపాయాన్ని కల్పించడం జరిగిందని టిడిపి నాయకులు దండు శ్రీనివాసులు అన్నారు. బుధవారం దగ్గరుండి నీటి బోరును వేపించామన్నారు. నీటి సమస్య ఉండడంతో బోర్ ఏర్పాటు చేయడం వల్ల ఈ సమస్య తగ్గిందన్నారు. గ్రామస్తులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంచలయ్య, శివకృష్ణ, కరిముల్లా, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముగింపు దశలో వాయిదా వేయడమా ఎలా



**జలదంకి, ఆగస్ట్21, ప్రభాతవార్త:** పంచాయతి సమావేశం ముగింపుదశలో వాయిదావేయండన్న ఆదేశం సభ్యుల్ని విస్తుగొలిపింది. దాదాపు ముగింపు సమయంలో ఎలా సాధ్యమని కార్యదర్శితోపాటు అందరు తెల్లముఖం వేశాడు. ఈవిచిత్ర పరిస్థితి జలదంకి పంచాయతి సమావేశంలో చోటుచేసుకుంది. స్తానిక సచివాలయంలో పంచాయతి సమావేశం బుధవారం ఉదయం పదకొండు గంటలకు ప్రారంభమైంది. 14మంది వార్డు సభ్యులుండగ పదముగ్గురు హాజరయ్యారు. అదికూడా ఒక రికార్డే. ఎందుకంటే గతంలో ఏసమావేశానికి అంతమంది మెంబర్లు హాజరు కాలేదు సర్పంచ్ చలంచర్ల అనూరాధ అధ్యక్షతన ప్రారంభమైన సమావేంలో కార్యదర్శి రామకృష్ణారెడ్డి అజండాలోనే అంశాలన్ని చదివి వినిపించారు. ఎవరికైనా సందేహాలుంటే తెలియజేయాలని కోరారు. పంచాయతీలోని 18అబివృద్ధి పనులకుగాను సమావేశం ఒకె చెప్పింది. ఉపసర్పంచ్ మాలకొండారెడ్డితోసహా సభ్యులందరు సంతకాలు కూడా చేశారు. ఇక ముగిద్దామన్న ప్రయత్నంలో సర్పంచ్ సమావేశాన్ని వాయిదావేయండని కార్యదర్శిరామకృష్ణారెడ్డితో అనడంతో అందరు ఆశ్చర్యానికి గురయ్యారు. కోరం అయింది సమావేశం ముగుస్తుంది ఇపుడెలా సధ్యమని కార్యదర్శి అన్నారు. దీంతో ఒక్క ఉదుటున సర్పంచ్ అనూరాధ లేచి హడావుడిగ సంతకం చేయకుండ బయటకెళ్ళిపోయింది. ఇది తీవ్రచర్చకు తావిచ్చింది, బాధ్యతగలవారు ఇలా చేయడం వెనుక ఆంతర్యమేమిటని గుసగుసలు వినిపించాయి. ఎవరి ఆదేశాలు లేకుంటే ఇలా ఎందుకు జరిగింది. మొదటినుంచి ఇదేతంతు సాగబట్టేకదా పంచాయతిలో పిడికెడు బూడెదపడంది. ఇక మన తీరు మారదు పంచాయతి అభివృద్ధి చెందదు అంటు అందరు వెళ్ళిపోవడం గమనార్హం.

## పిర్యాదుపై విచారణచేసిన ఎంపిడిఒ



**జలదంకి, ఆగస్ట్ 21, ప్రభాతవార్త:** జలదంకి మండలం గట్టుపల్లి ప్రధాన గ్రామంలో పశువుల మలమూత్రాదుల దుర్వాసననుంచి విముక్తి కలిగించ మని కొందరు జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేసిన నేపద్యంలో బుధవారం ఇన్‌చార్జ్ ఎంపిడిఒ చంద్రశేఖరి విచారణచేశారు. గ్రామ తూర్పువీధిలో వున్న పశువులపాక దుర్గంధం వెదజల్లుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. నిర్వహణాదారుడైన రైతు, ఫిర్యాదుదారులు తదితరులతో చర్చించారు. అయితే పశువుల యజమానికాని, ఫిర్యాదుదారులు కూడా ఎవరికి వారు భీష్మించుకొని మాదే కరెక్ట్ అన్న రీతిలో మాట్లాడడం సమస్య కొలిక్కి వచ్చే స్థితి అక్కడ కనిపించలేదు. ఎంపిడిఒ ఎంత నచ్చజెప్పే ప్రయత్నంచేసినప్పటికి ప్రయోజనం లేకపోయింది. కొంత ఘర్షణ వాతావరణం కని పించడంతో తిరుగుముఖం పట్టారు. మరోసారి ప్రయత్నిద్దాం లేదంటే ఇక్కడి పరిస్థితి పైఅధికారుల దృష్టికి తీసుకెళతామని వారి ఆదేశాలమేరకు మసలుకుంటామని ఎంపిడిఒ తెలిపారు. ఆమె వెంట కార్యదర్శి నాగరాజు వున్నారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్



**వరికుంటపాడు, ఆగస్ట్ 21, ప్రభాతవార్త:** ఇటీవల వరుసగ వరికుంటపాడు మండలంలో పలు గ్రామాలలో దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని బుధవారం పోలీసుల అదుపులోకి తాసుకున్నారు. ఎస్ఐ కె తిరుప˘తయ్య తెలిపిన వివరాలమేరకు రామాపు రం గ్రామంలో దొంగతనాలకుపాల్పడిన రాగిపిండి మహేంద్రారెడ్డి అనే వ్యక్తిని ప్రకాశం జిల్ల వెలిగండ్లలో అదుపులోకి తీసుకు న్నామని తెలిపారు. అతని వద్దను ఒడి 5వేలనగదు , 6మొబైల్స్ ,10 స్కాన ర్లు, ఒక బైక్‌ను స్వాదీన పరచుకున్నామని తెలియజేశాడు. ఈమేరకు కోర్టుకు హాజరు పరచామని వివరించాడు. నిందితుడ్ని పట్టుకోవడంలో ప్రధానపాత్ర పోషించిన సిబ్బందిని ఈసందర్బంగ ఎస్ఐ అభినందించాడు.

## పాఠశాలలో ఫోటోల భాద్యతనుంచి తప్పించండి



**వరికుంటపాడు, ఆగస్ట్21, ప్రభాతవార్త :** పాఠశాలలో మరుగుదొడ్ల ఫోటోలు తీసే బాధ్యతను ప్రభుత్వం తమకు అప్పగించడంపట్ల సంక్షేమ విద్యాసహాయకులు ఆబాధ్యతలనుంచి తమను తప్పించండంటు ఎంఇఒ షావుద్దీన్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగ వారు మాట్లాడుతు ఇప్పటికే సచివాలయాలలో తమ బాధ్యతలతోపాటు అదనంగ మరికొన్ని బాధ్యతలను నిర్వహిస్తున్నామని ఇపుడు కొత్తగ పాఠశాలల మరుగుదొడ్ల బాధ్యతలను అప్పగించడం తమపై పెనుభారం మోపినట్లైందన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఈఫోటోలు తీసే బాధ్యతలనువెనక్కుతీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ మహేష్, షంషీర్, వెంకటనారాయణ, బాలగంగులు, హసనయ్య, ప్రసన్న, హాజరత్‌భీ, కొండ˘పనాయుడు, మల్లికార్జునరావు, తిరుపాల్‌రాజు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఆర్మీజవాన్ ఆత్మహత్య



**సీతారామపురం ఆగస్టు 21 ప్రభాతవార్త :** సీతారామపురంలోని మణికంఠలాడ్జిలో పురుగుల మందు త్రాగి రిటైర్డ్ ఆర్మీజవాన్ ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ప్రకాశం జిల్లా కొమరోలు గ్రామానికి చెందిన జలీల్ (60)అనే వ్యక్తి తన భార్యతో కొంతకాలంగా మనస్పర్ధల కారణంగా దూరంగా ఉంటున్నారని ఈక్రమంలో మృతిని బార్యత సొంత వూరు సీతారామపురం మండలం రంగనాయుడుపల్లిగా తెలిసిందని పోలీసులు తెలిపారు. మంగళవారం సీతారామపురం సెంటర్‌లో మణికంఠ లాడ్జిలో రూం తీసుకొని బుధవారం పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నట్లుగా గుర్తించామని అన్నారు. గదిలో మృతదేహాన్ని గుర్తించిన లాడ్జి నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా దగదర్తిలో భారత్ బంద్



**దగదర్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా దగదర్తి మండలంలో అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం భారత్‌బంద్ నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు మూయించారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే ఆపాలని, రాజ్యాంగంలో 341 ఆర్టికల్‌కు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

## కావలిలో గ్లోబల్ రిపబ్లికన్ పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షుడు



**కావలి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** భారతదేశంలో మొట్టమొదటి సారిగా గ్లోబల్ రిపబ్లికన్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి చెన్నకేశవులు బుధవారం కావలిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ చెన్నకేశవులు మాట్లాడారు. ఈ పార్టీ సభ్యత్వ రుసుము 300 చెల్లించాల్సి వస్తుందన్నారు. సభ్యత్వం తీసుకున్న వారికి 5 లక్షల రూపాయల ప్రమాద బీమాతో పాటు పూర్తి స్థాయి అంగవైకల్యానికి 5 లక్షల రూపాయలు, పాక్షిక అంగవైకల్యానికి రెండున్నర లక్ష చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రతి సభ్యునికి ఆర్థిక, అధికారిక, రాజకీయ, సామాజిక కార్యక్రమాలలో పార్టీ పూర్తి స్థాయిలో అండగా నిలబడుతుందని తెలిపారు. అనంతరం ఈ పార్టీ జిల్లా అధ్యక్షుడు వేముల జనార్దన్ మాట్లాడారు. జిల్లా ఉపాధ్యక్షులు యం.గిరీష్, పి.షాహిద్, డాక్టర్ సద్దాం, కార్యవర్గ సభ్యులు సతీష్, వై.చంటి, షఫి, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరులో బంద్

**అల్లూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త :** అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అల్లూరులో బుధవారం బంద్ నిర్వహించారు. ఇటీవల సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాల్మన్‌రాజు ఆధ్వర్యంలో యువత బంద్ పాటించారు. ఎస్ఐ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఎటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. ముందుగా అల్లూరు పాతబస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి షాపులను మూసివేయించారు. ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టేందుకు ఈ ప్రయత్నం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డియస్పీ, సిఐలకు జనసైనికుల సన్మానం



**ఆత్మకూరు, ఆగస్ట్21ప్రభాతవార్త:** నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆత్మకూరు డియస్పీ కె.వేణుగోపాల్, సిఐ జి.గంగాధర్‌రావ్‌లను ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు కలిసి డియస్పీ, సిఐలను శాలువాలు, పూలమాలలతో సత్కరించి బొకేలు అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణకు జనసైనికులు ఎప్పుడూ పోలీసులకు సహాయ సహకారాలు అందిస్తారని శ్రీధర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు జె.ప్రసాద్, ఆపార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఉప ఇన్ చార్జ్ డబ్బుకొట్టు నాగరాజు, నాయకులు దాడి భాను, రాఘవేంద్ర, కిరణ్ , కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడికార్డులు అందజేసిన కేశంరెడ్డి



**వింజమూరు, ఆగస్ట్21ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఐడి కార్డులను కేశంరెడ్డి మురళీరెడ్డి బుధవారం ఊటుకూరు పాఠశాలలో అందజేశారు. స్థానిక ఉన్నతపాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కేశంరెడ్డి మురళీరెడ్డి ప్రవేటు పాఠశాలల విద్యార్థులకు ఉండేఐడి కార్డుల్లాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఐడికార్డులు ఉండాలనే ఉద్దేశంతో తన సొంత నిధులను వెచ్చించి ఐడి కార్డులు అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంతుల్లా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పట్ల మురళీరెడ్డి చూపుతున్న ధాతృత్వం మరువలేనిదన్నారు. మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు తోడ్పాటును అందించాలని కోరారు. గ్రామానికి చెందిన జనసేన నాయకుడు గవ్వల వెంకి విద్యార్థులకు ఐడికార్డులు కావాలని మురళీరెడ్డిని అడగ్గా వెంటనే ఆయన స్పందించి ఐడికార్డులను సమకూర్చారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మదారు, పెంచలయ్య, రవిచంద్రారెడ్డి , వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## జంక్‌ఫుడ్‌ల వలన కలిగే సష్టాలపై విద్యార్దులకు అవగాహన



**వరికుంటపాడు, ఆగస్ట్ 21, ప్రభాతవార్త:** జంక్‌ఫుడ్, కూల్‌డ్రింక్స్ తీసుకోవడం కలిగే దుష్ప్రభావాలపై పెద్దిరెడ్డిపల్లి ఉన్నతపాఠశాల విద్యార్దులకుజనవిజ్ఞాన వేదిక సభ్యులు ఆపాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయుడు రావెళ్ళ నాగార్జున బుధవారం అవగాహన కల్పిం చారు. శీతల పానీయాలు ఎక్కువ కాలం నిల్వ వుండడానికి పురుగుమందు, యాసిడ్ లాంటివి కలుపు తారని అవి సేవించడంవలన శరీరంలో అవయవాలు దెబ్బతి ంటాయనని అన్నారు. జంక్‌ఫుడ్ తినడంవల్ల వ్యర్ధ పదార్థాలు ప్రేవుల్లోచేరి జీర్ణంకాక ప్రాణాలు కోల్పోతారని కావున విద్యార్దులు ఆపదార్ధాలకుదూరంగ వుండాలని సూసించారు. సహజంగ దొరికే మజ్జిగ, నిమ్మరసం ,కొబ్బరినీళ్ళు, తాజాపండ్లు తినడంద్వార ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు చలపతి, ఉపాధ్యాయులు శ్రీహరి, జలీల్‌సుల్తాన్, చినరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గం




**కోవూరు , ఆగస్టు 21 ప్రభాతవార్త :** పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే సరైన మార్గమని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగమణి అన్నారు. కోవూరు మండలం జమ్మిపాలెం, పడుగుపాడు గ్రామాల్లో జరుగుతున్న గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని బుధవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాధి సోకిన పశువుల్లో తగ్గే పాల ఉత్పత్తిని ఈ టీకాల వలన శాశ్వతంగా నివారించవచ్చన్నారు. అదేవిధంగా దూడల్లో మరణాల శాతం తగ్గి ఆరోగ్యంగా ఎదగడానికి ఈ టీకాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ముఖ్యంగా పాడి రైతులు ఈ గాలికుంటు వ్యాధి టీకాలను తప్పనిసరిగా తమ పాడి పశువులకు వేయించుకోవాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా అందజేస్తున్న పశు భీమా పథకాన్ని పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా పెయ్యదూడల పథకం కింద మేలుజాతి పశు ఉత్పత్తికి గానూ అమలు చేస్తున్న దీనిని పాడి రైతులు సద్వినియోగం చేసుకుని సహకరించాలన్నారు. ఈ టీకాల కార్యక్రమం సెప్టెంబర్ 18వ తేది వరకు కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆమె రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లేగుంటపాడు పశు వైద్యురాలు డాక్టర్ ప్రీతి, పశు సహాయకులు, రైతులు ఉన్నారు.

## నేత్రాల పట్ల నిర్లక్ష్యం చేయరాదు



**కోవూరు , ఆగస్టు 21 ప్రభాతవార్త :** ప్రాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థి నేత్రాల పట్ల నిర్లక్ష్యం చేస్తే జీవితమే అంధకారం అయ్యే పరిస్థితి వస్తుందని ఆప్తమాలజిస్ట్ లక్ష్మీప్రసన్న తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో బుధవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ ఈ కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అవసరమైన వారికి కంటి అద్దాలను ప్రభుత్వమే ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా శిబిరం రెండు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని దీనిని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. బుధవారం నిర్వహించిన ఈ శిబిరంలో 338 మంది విద్యార్థులు పరీక్షలు నిర్వహించుకోగా అందులో 37 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయిని భారతి, ఎంఎల్‌హెచ్‌పీ టి. ప్రియాంక, ఆశా కార్యకర్తలు కె. లలిత, పి. రాధిక, ఉపాధ్యాయులు ఉన్నారు.

## నరహంతకులకు ఉరే సరి



**కోవూరు , ఆగస్టు 21 ప్రభాతవార్త :** కోల్‌కత్తాలో డాక్టర్‌పై జరిగిన హత్యాచారంలో నిందితులకు ఉరి శిక్ష విధించాలని కోరుతూ కోవూరు మండల పాత్రికేయ మిత్రులు బుధవారం రాత్రి స్థానిక గాంధీ పార్కు వద్ద నుంచి బజార్ సెంటర్ వరకు క్యాండిల్ ర్యాలీ చేపట్టి అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ వైద్యశాలలో డ్యూటీ నిర్వహిస్తున్న వైద్యులపైనే ఈ విధమైన దాడి జరగడం సహించరాని నేరమన్నారు. డాక్టర్లకు అడుగడుగునా లైంగిక వేధింపులు , అమానుష సంఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ప్రభుత్వం దీనికి సంబంధించిన చట్టాలను మరింత కఠినతరం చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కలకత్తాలో జూనియర్ మహిళా డాక్టర్‌పై రాక్షసంగా వ్యవహరించి చంపిన నిందితులను సత్వరమే శిక్షించి ఇటువంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా డాక్టర్లను రక్షించేందుకు ప్రత్యేక చట్టాలను చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు మండలానికి సంబంధించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాకు సంబంధించిన మిత్రులు ఉన్నారు.

## ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే



**బిట్రగుంట, ఆగస్టు 21 ప్రభాతవార్త :**మండలం సుందరగిరివారికండ్రిక గ్రామంలో బుధవారం ఆంజనే య స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొని వేదపండితుల ఆశీర్వాదాన్ని పొందారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు, టిడిపి నేతలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.నాగేశ్వరరావు, ఎల్.సుధీర్‌బాబు పాల్గొన్నారు.

## అట్టహాసంగా "గునుకుల" జన్మదిన వేడుకలు



**నెల్లూరు, ఆగస్టు21 ప్రభాతవార్త-విద్య** జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదరి ్శ, కోర్‌కమిటి సభ్యులు గునుకుల కిషోర్ జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలు, నాయ కులు,వీరమహిళలు, అభిమానుల నడుమ నగరంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో అట్టహాసంగా నిర్వహించారు. చెన్నై నుండి ప్రత్యేకంగా తయారు చేయించి తెప్పించిన బారీ చాక్లెట్స్ గజమాల, కిరీటతంలో గునుకులకు దంపతులకు దరింపచేసి ఆయన అబిమానులు వారి అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే కురుక్షేత్ర సంగ్రామాన్ని తలపించే రథ నమూనా కేకు వేడుకల్లో ప్రధాన ఆకార్షనగా నిలువగా ఆ బారీ కేక్‌ను కట్‌చేసి పార్టీ నాయకులకు, అభిమానులకు పంపిపెట్టారు. అనంతరం మెక్కలను పంపిణీచేశారు.ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతు మరో జన్మంటూ ఉంటే జనసేన సైనికునిగా పుడతామన్నారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి పార్టీలో చేరి ఆయన వెంట నిస్వార్ధంగా నడిచినందుకు ఇంతమంది అభిమానులు, కార్యకర్తలు, వీరమహిళల ప్రేమ తనకు దక్కటం సంతోషంగా ఉందన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు సాగించేందుకు తనకు అవకాశం కల్పించిన అధినేత ఆశయస్దాన కోసం కడవరకు పాటుపడతామని స్పష్టంచేశారు. అభిమానం చాటడానికి సొంత మనుష్యులే కానసరం లేదని నిస్వార్ధంగా సేవ చేసినా ప్రజల ప్రేమ ఆప్యాయతలను సొంతం చేసుకోవచ్చని నేడునిరూపితమైందన్నారు. నగరం తోపాటూ జిల్లా నుండి, రాష్ట్రంతోపాటూ ఇతర దేశాల నుండి కూడా ఎంతోమంది ప్రజలు ఫోన్స్ ద్వారా వారి శుబాకాంక్షలను తెలపటం సంతోషదాయకమన్నారు. నామినేటెడ్ పదవులు వస్తే పేదలకు సేవ చేస్తామని, లేకపోత ప్రజా సమస్యల సాధనకోసం పాటుపడతామన్నారు. తమపై అబిమానంతో శుభాకాంక్షలు తెలిపిన అందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి కాపంపూడి కృష్ణారెడ్డి, గుర్రం కిషోర్‌బాబు, నాయకులు ప్రశాంత్‌గౌడ్, మౌనేష్, వీరవహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చి సిఐగా శ్రీనివాసులురెడ్డి



**బుచ్చి ఆగష్టు 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం స్టేషన్ ఇనస్పెక్టర్‌గా శ్రీనివాసులురెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సిఐ హైమారావు ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. స్టేషన్‌లో ఉన్న సిబ్బందితో పరిచయ కార్యక్రమాన్ని చేశారు. నూతన సిఐగా బాద్యతలు స్వీకరించిన సిఐ శ్రీనివాసులురెడ్డి ఏస్టేషన్‌లో పని చేసినా అక్కడ ప్రజలతో మమేకమై లాండ్ ఆర్డర్‌ని కాపాడే వారని తెలుస్తుంది. ఆయన మంచి క్రీడాకారుడని క్రీడాకారులను ప్రోత్సహిస్తారని కూడా ఆయన పనిచేసిన చోట సిబ్బంది చెబుతున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలో ఎవ్వరైనా శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. గంజాయి విక్రయాలు,బెల్ట్‌షాపులు వంటి వాటిపై ప్రత్యేక నిఘా పెడతామని అన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## కళ్యాణ మండపాలలో ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించండి
## కమీషనర్ రమణబాబు



**బుచ్చి ఆగష్టు 21 ప్రభాతవార్త** బుచ్చినగరపాలక పంచాయి తీలోని కళ్యాణ మండపాల యజమానులతో కమీషనర్ రమణబాబు మున్సిఫల్ కార్యాలయంలో సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా కళ్యాణ మంటపం యజ మా నులకు ఆయన పలు సూచ నలు చేశారు. వేస్ట్ మేనేజ్మంట్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై సుధీర్ఘంగా చర్చించారు.సింగ్‌యూజ్ ప్లాస్టిక్ వాడవద్దని కళ్యాణ మండపం యజమానులు పంక్షన్లు చేసుకునే వారితో ముందే చెప్పాలని ఆయన సూ చించారు. కళ్యాణ మండపంలో మిగిలిపోయిన ఆహారాన్ని ఎక్కడ బడితే అక్కడ వేయకుండా మున్సి ఫల్ సిబ్బందికి చెబితే వారు వాహనాలలో తీసుకొని వెళతారని సూచించారు.కమీషనర్ చెప్పిన నిబంధనల్నిం టికి కళ్యాణ మండపం యజమానులు స్వాగతించారు.తప్పకుండా ఈ సూచనలు పాటిస్తామని అన్నారు.

## సెల్ఫీ పాయింట్ వద్ద సందడి చేసిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే




**కావలి, ఆగస్టు 21 ప్రభాతవార్త** కావలి పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డిలు సందడి చేశారు. బుధవారం ఈ నేతలు ఇద్దరు కొంతమంది నాయకులతో కలిసి సెల్ఫీ పాయింట్ దగ్గరికి వెళ్లారు. ఇక్కడ ఏర్పాటు చేసిన వంద అడుగుల ఎత్తులో జాతీయ జెండా, ఐ లవ్ కావలి సెల్ఫీ పాయింట్ వద్ద ఈ ఇద్దరు నేతలు నిలబడి ఫోటో తీయించుకున్నారు. ఈ సెల్ఫీ పాయింట్ ఆవరణలో ఇప్పటి వరకు పనిచేసిన ఎమ్మెల్యేల చిత్రమాలికలు ఏర్పాటు చేయడం తెలిసిందే. కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి తన చిత్రాన్ని చూసుకుని ఎమ్మెల్యే దగుమాటిని ప్రశంసించారు. ఈ సందర్భంగా వంటేరు మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే దగుమాటి ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నారన్నారు. ప్రతి ఒక్కరిలో దేశ భక్తిని, జాతీయ భావం పెంపొందేలా కృషి చేశారని అభినందించారు. ఇలాంటి ఎమ్మెల్యే దొరకడం కావలి ప్రజల అదృష్టమన్నారు. ఒక అన్నగా తన సహకారం ఎప్పుడూ ఎమ్మెల్యే దగుమాటికి వుంటుందన్నారు.

## సంగం సిఐని కలిసిన టిడిపి మండలాధ్యక్షులు



**చేజర్ల ఆగష్టు 21 ప్రభాతవార్త** సంగం సర్కిల్ ఇనస్పెక్టర్ వేమారెడ్డి బాధ్యతలు ఇటీవల స్వీకరించడంతో బుధవారం టిడిపి మండలాధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి సంగం సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ వేమారెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసి,స్వీట్లు అందజేశారు. అనంతరం చేజర్ల మండలంలో ఉన్నటువంటి లా అండ్ ఆర్డర్‌పై చర్చించారు.

## చిన్న శేష వాహనసేవపై వెంకయ్య దర్శనం



**వెంకటాచలం ఆగస్టు 21 ప్రభాతవార్త** నాలుగోవ, రోజు చిన్న శేష వాహన సేవపై వెంకయ్య స్వామి ఉంచి ప్రత్యేక పూలతో అలకరించి మేళా,తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ వెంకయ్య స్వామిని గోలగమూడిలో ఊరేగింపు నిర్వహించారు.వివో భాలసుబ్రహ్మణ్యం కమిటి సభ్యులు అందరుచ కలిసి స్వామికి గుమ్మడి కాయలతో కర్పూర నీరాజనం సమర్పిం చారు.దారిపోడువునా ఓం నారయణ,, ఆది నారాయణ అంటు భక్త జననడుమ స్వామిని గ్రామంలో ఊరేగింపు నిర్వహిం చారు.అదిక సంఖ్యలో మహిళలు వెంకయ్య స్వామికి టెంకాయలు సమర్పించి స్వామిని దర్శించుకున్నారు.సూర్య ప్రభ సేవకు ఉభయ కర్తలుగా సి హెచ్ శ్రీధర్,నెల్లూరు, వై నరసింహరావు, ఓన్ సుబ్బరాజు,కల్లూరు రాజుపాళెం, దిలీప్‌కుమార్‌రెడ్డి నెల్లూరు, ఉత్సవ ముందు చిన్నారు కోలాటాలతో అందరిని అలరించారు .మద్యాహ్నం అన్నదానం నిర్వహించారు.

**గజ వాహన సేవ** ఆరాదన ఉత్సవాల్లో భాగంగా గజ వాహన సేవను రాత్రి వైభవంగా నిర్వహించారు.విద్యుత్ కాంతులు నడుమ వెంకయ్యస్వామిని చంద్ర ప్రబ వాహనసేవపైఉంచిగ్రామంలో అత్యంత వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఉభయకర్తలుగా డి,వి నాయడు, అరుణమ్మ, వ్యవహరించారు.వెంకయ్య స్వామిని దర్శించుకునేందుకు అదిక సంఖ్యలో భక్తులు గోలగమూడి చేరుకున్నారు.

**ఆరాధన మహోత్సవాల్లో** నేడు,ఉదయం అశ్వ వాహన సేవ,ఉభయకర్తలుగా గుడె శ్రీధర్,అరుణమ్మ, ,రాత్రి పెద శేషవాహన సేవ ఉభయకర్తలుగా ఈదూరు రామమోహన్‌రెడ్డి,సుప్రియ, రామ్‌ప్రదీప్‌రెడ్డి, లక్ష్మి శిర్వాణి వ్యహరించునున్నారు..పత్యేక పూజలు నిర్వహించి వెంకయ్య స్వామిని గ్రామంలో ఉత్సవం నిర్వహించారు కల్ప వృక్షసేవకు

## సోమశిల జలాశయం నుండి కండలేరుకు నీరు విడుదల



**అనంతసాగరం, ఆగస్ట్ 21ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం సోమశిల ప్రాజెక్ట్ నుంచి కండలేరు జలాశయానికి బుధవారం ప్రాజెక్ట్ ఎస్ఇ వెంకటరమణారెడ్డి నీటిని విడుదల చేశారు. తొలుత గేట్లకు పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమశిల జలాశయం నుంచి కండలేరుకు తాగునీటి అవసరాల కోసం 2వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశామ న్నారు. ఎగువ ప్రాంతాల నుండి జలాశయానికి 11వేల క్యూసెక్కులకు పైగా నీరు వచ్చి చేరుతుందన్నారు. ప్రస్తుతం జలాశయంలో 26టిఎంసిల నీరు నిల్వ ఉం దన్నారు. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరదను బట్టి నీటి విడుదలను పెంచుతామన్నారు. రెండు రిజర్వాయర్లు నీటినిల్వ పూర్తిస్థాయికి వస్తే ఐఐబి సమావేశం నిర్వహించి నీటి కేటాయింపులు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో సోమశిల ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బొమ్మిరెడ్డి దశరథరామిరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్రప్రసాద్, జెఇలు రామ్మోహన్‌రెడ్డి, నిఖిల్, ప్రాజెక్ట్ సిబ్బంది కృష్ణంరాజుతదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గోచిపాతల మోషే



**కందుకూరు, ఆగష్టు 21, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మాత్యులు నారా లోకేష్‌ను ఉండవల్లి గ్రామంలోని సీఎం క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండగా కుటుంబాలను సైతం పక్కనపెట్టి పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే దృఢసంకల్పంతో పని చేసిన కార్యకర్తలకు ప్రభుత్వ నామినేటెడ్, పార్టీ పదవులలో అవకాశాలు కల్పించాలని కోరుతూ లోకేష్‌కి వినతిపత్రం అందజేసినట్లు మోషే తెలియజేశారు. స్పందించిన లోకేష్ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, అలాంటి వారిని అని విధాల ఆదుకుంటామని, ఏఒక్క కార్యకర్తను కూడా విస్మరించబోమని చెప్పారని మోషే సంతోషం వ్యక్తం చేశారు. 2019-2024 మధ్య కాలంలో పార్టీని నమ్ముకొని కష్టపడి పని చేసిన వారికి ప్రభుత్వం నామినేటెడ్ పార్టీ పదవులలో మొదటి ప్రాధాన్యత ఇస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారన్నారు.

## ఈ నెల 23న ప్రతి పంచాయతీలో గ్రామ సభలు



**కోవూరు , ఆగస్టు 21 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ నెల 23వ తేదిన గ్రామ సభలు నిర్వహించేలా సంబంధిత పంచాయతీల కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఆయన మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో నిర్వహించే ఈ గ్రామ సభల్లో ఆ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టవలసిన పనులకు సంబంధించిన తీర్మానాలు, గతంలో జరిగిన పనులపై సమీక్ష, తదితర అంశాలను పారదర్శకంగా నిర్వహించేలా కార్యదర్శులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు ఉన్నారు.

## మెనూను సక్రమంగా అమలు చేయాలి



**కోవూరు , ఆగస్టు 21 ప్రభాతవార్త** : ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులకు అందిస్తున్న భోజనంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సక్రమంగా అమలు చేసేలా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న ఎన్‌టీవీడీఎం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం ఆమె ఆకస్మి కంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ భోజన పథకం ఏజెన్సీలు కూడా విద్యార్థులకు అందించే భోజనం విషయంలో నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలన్నారు. దీంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## సమస్య చెప్పిన వెంటనే స్పందించిన కమీషనర్‌కి, సిఐకి ధన్యవాదాలు



**బుచ్చి ఆగష్టు 21 ప్రభాతవార్త** కూరగాయాల మార్కెట్ సమ స్యను చెప్పిన వెంటనే స్పందించిన కమీషనర్ రమణబాబుకి,సిఐ హై మారావుకి మార్కెట్ వ్యాపారులు చీరల రత్నం, మస్తాన్‌బాషా, ప్రదీ ప్, తిరిపాలు, రవి,రమణయ్య, ఇస్మాయిల్ ప్రత్యేకంగా ధన్యవా దాలు తెలిపారు.బుదవారం వారు విలేఖర్లతో మాట్లాడుతు చెన్నూరురోడ్డులో ఇష్టానుసారంగా రోడ్డుపైన ,ప్యార్లల్‌గా కూరగాయాల మార్కెట్ పెట్టడంతో మున్సిఫల్ కూర గాయాల మార్కెట్‌కి ఎవ్వరురావడం లేదని,మున్సిపాల్టీ మార్కెట్‌లో కొట్లు తీసుకున్న వారు నష్టపో తున్నారని కమీషనర్‌కి విన్నవించడం జరిగిందని వారు తెలిపారు. అలాగే పందుల పెంపకం యజ మానులు సమస్యగా తయారు అయ్యారని చెప్పడంతో వెంటనే స్పందించిన కమీషనర్, సిఐలకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వీధులలో ట్రాపిక్‌కి అడ్డంగా ఉన్న కూరగాయాల అంగళ్ళు మార్కెట్‌లోకి వస్తే మున్సిపాల్టీకి ఆదాయం వస్తుందని,చెన్నూరురోడ్డులో ట్రాపిక్ సమస్య తగ్గుతుందని వారు తెలిపారు.

## వైభవంగా మహా శాంతి హోమం




**కోవూరు , ఆగస్టు 21 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజ నేయ స్వామి దేవస్థానంలో స్వామి వారి పవిత్రోత్సవాల్లో భాగంగా బుధ వారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజా చార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజల ను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా శాంతి హోమం, అగ్ని గుండాలకు పవిత్రాల సమర్పణ, విశేష హోమాలను సాంప్రదా య బద్ధంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండు వగా నిర్వహించారు. రుత్వికులు శ్రీకాంతాచార్యులు, భాను స్వామి, రాఘవా చార్యులు, జయప్రకాష్ స్వామి, సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## ఎంబిఏ సెమిష్టర్ ఫలితాల్లో టాపర్లుగా కృష్ణచైతన్య విద్యార్ధులు



**నెల్లూరు, ఆగస్టు21 ప్రభాతవార్త-విద్య** విక్రమసింహపురి యూనివరి ్శటీ బుధవారం విడుదల చేసిన ఎబిఏ మూడవ సెమిష్టర్ ఫలితాల్లో నగరంలోని స్దానిక కృష్ణచైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్‌టెక్నాలజీ విద్యా ర్ధులు యూనివరి ్శటీ ప్రథమ,ది ్వతీయ, తృతీయ స్దానాలను సాదించి సత్తా చాటారు.ఈ సందర్బంగా స్దానిక కళాశాలలో విద్యాసంస్దల డైరెక్టర్స్ ఆర్‌వి.కృష్ణారెడ్డి, పర్వతరెడ్డి రాణా ప్రమోద్‌రెడ్డిలు ర్యాంకర్లకు పుష్పగు చ్ఛాలు అందించి అభినందించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు తమ విద్యార్ధులు ఆర్.సాయి హర్షిత 693 మార్కులతో యూనివరి ్శటీ ప్రదమ స్దానాన్ని కైవశం చేసుకోవటం జరిగిందన్నారు. అలాగే పి.సుష్మ, ఎస్‌కే లతీఫాలు 692 మార్కులతో ద్వితీయస్దానాన్ని, కే. సూర్యతేజ 689మార్కులతో తృతీయస్దానాన్ని సాదించారన్నారు. తమ విద్యార్ధులు యూనివరి ్శటీ స్దాయిలో ప్రథమ ర్యాంకులు సాధించటం సంతోషంగా ఉందన్నారు. నిరంతర పర్యవేక్షణ, వారాంతపు పరీక్షల నిర్వహణ, గ్రూప్‌డిస్కరషన్ , అత్యాదునికమైన క్లాస్ రూమ్స్ , ఉత్తమ అధ్యాపకులచే విద్యాబోధన వంటివి ఇంతటి విజయాలు సాదించేదుకు ఉపకరించా య న్నారు. తమ విద్యార్దులను చదువులతోపాటూ క్రీడలు, సేవా కార్యక్రమాల్లో కూడా ప్రోత్సహించటం జరుగు తుందన్నారు. అలాగే ఉద్యోగమేళాల ద్వారా వందలమంది విద్యార్ధులకు ఉద్యోగ అవకాశాలు కల్పించా మన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డీన్ మల్లికార్జునయ్య, అడ్మిన్‌డీన్ టి.జ్యోతి, ప్రిన్సిపాల్స్ పి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌కు రూ.10,116 విరాళం అందించిన టీడీపీ నాయకుడు సుబ్బారెడ్డి



**కందుకూరు, ఆగష్టు 21, ప్రభాతవార్త** ప్రభుత్వం నిర్వహించే అన్న క్యాంటీన్‌కు కందుకూరు మండలం దొండపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు పులిచెర్ల వెంకట సుబ్బారెడ్డి విరాళం అందజేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సుబ్బారెడ్డి రూ.10,116ల చెక్కును శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుబ్బారెడ్డిని అభినందించి మరి కొంత మంది దాతలు కూడా ఇదే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుస్సా రెడ్డి కృష్ణారెడ్డి, సూరం చిరంజీవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎక్కడా విద్యుత్ కోతలు లేవు



**నెల్లూరు, ఆగష్టు 21, ప్రభావార్త- వైద్యం** జిల్లాలో ఎక్కడా కూడా కరెంటు కోతలు లేవని, వ్యవసాయానికి 9 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ విజయన్ తెలిపారు. బుధవారం నగరంలోని విద్యుత్ భవన్‌లో విజయన్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా విద్యుత్ కోతలు లేవని అధికారికంగా కాని, అనధికారికంగా కాని జిల్లాలో ఎటువంటి విద్యుత్ అంతరాయాలు లేవని, జిల్లాకు కేటాయించిన కోటాలోనే మిగులు విద్యుత్ ఉందని తెలిపారు. నెల్లూరు జిల్లాకు కేటాయించిన రోజు వారి కోటా 20 ఎంయులని అంటే 200 లక్షల యూనిట్స్ అని గత వారం రోజులుగా చూసే రోజుకు 15 ఎంయు మాత్రమే జిల్లా వినియోగదారులు వాడుతున్నారని ప్రభుత్వం వారు కేటాయించిన 20 ఎంయు కంటే తక్కువగా విద్యుత్ వాడుతున్నారని, కాబట్టి జిల్లాలో ఎక్కడా విద్యుత్ కోతలు లేవని తెలిపారు.

**గత ఏడు రోజులుగా జిల్లాలో నమోదైన విద్యుత్ వివరాలు :**

14.08.24 -15.611 ఎంయు 15.08.24- 14.844 ఎంయు
16.08.24 - 14.123 ఎంయు 17.08.24- 14.963 ఎంయు
18.08.24 - 14.920 ఎంయు 19.08.24-15.277 ఎంయు 20.08.24 - 16.044

ఎంయుల విద్యుత్ రికార్డు అయిందని ఎక్కడా కోటాకు మించి విద్యుత్ వాడకం జరగలేదని కావున విద్యుత్ కోతలు విధించే అవకావం కూడా లేదని తెలిపారు. మరియు ప్రతి సెక్షన్ ఆఫీసులో అధికారులు, సిబ్బందిని ఫీక్‌లోడ్‌లో సబ్ స్టేషన్‌లో ఉండాలని ఆదేశాలు కూడా ఇచ్చి ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా విద్యుత్ వినియోగదారులకు 24 గంటలు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్‌ను సరఫరా చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు టోల్‌ఫ్రీ నెంబరు 1912కి కాల్ చేయాలని లేదా 9133331912 వాట్సప్ నెంబరుకు చాట్ చేయవచ్చని లేదా సంబంధించిన సెక్షన్ అధికారికి ద్వారా విద్యుత్ సమస్యలకు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. మరియు రైతులకు 9 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని మెయింటెనెన్స్ వర్క్ అని చెప్పి ఎక్కడా విద్యుత్ ఆపడం లేదని రెండో శనివారం రోజు మెయింటెనెన్స్ పనులు చేపడతామని అది కూడా ముందు రోజే వినియోగదారులకు పత్రికా ముఖంగా తెలియజేస్తున్నామని తెలియజేశారు.

## జడ్పీలో పదోన్నతులు



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 21, ప్రభాతవార్త** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేస్తున్న పంచాయితీ రాజ్ ముగ్గురు ఉద్యోగులుకు జూనియర్ సహాయకుల నుండి సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పించి ఉత్తర్వులు అందజేసారు. పదోన్నతి ఉత్తర్వులు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జడ్పి సిఈవో కె. కన్నమ నాయుడు, జడ్పి డిప్యూటీ సిఈవో బి. చిరంజీవి చేతులు మీదుగా ఉత్తర్వులు అందజేసారు. వారిలో ఎస్. శ్రీలక్ష్మి జూనియర్ సహాయకులు జిల్లా పరిషత్ కార్యాలయం నుండి మండల ప్రజా పరిషత్ కోటకు, కె వెంకటాద్రి జూనియర్ సహాయకులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాకొల్లు వారిపల్లె నుండి మండల ప్రజాపరిషత్ వెంకటగిరి, వి. రఘునాథ్ రెడ్డి జూనియర్ సహాయకులు మండల ప్రజాపరిషత్ తోటపల్లి గూడూరు నుండి మండల ప్రజా పరిషత్ సూలూరుపేటకి సీనియర్ సహాయకులుగా బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ మినిస్ట్రియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు లక్కాకుల పెంచలయ్య, ప్రధాన కార్యదర్శి వి. దేవ ప్రసన్నకుమార్, కె. భీమ్ రెడ్డి మా భాష, అనిల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.